నవతెలంగాణ

మహబూబ్‌నగర్

ఆదివారం జూలై 21, 2024 www.navatelangana.com

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చర్ల పట్టణం లో ఎడతెరపి లేకుండ కురిసే వర్షాలకు 14 వ వార్డులో కోట్ల మంజుల ఇల్లు కూలీ పోయింది.విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆమెను పరామర్శించి జరిగిన విషయాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన స్పందించి మంజులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే ఆమెను సురక్షిత ప్రాంతానికి చేర్చాలన్నారు.కార్యక్రమంలో ఎర్రఆనంద్, లక్ష్మీనర్సింలు, శ్రీనివాస్, స్వప్న, మల్లికార్జున్, రమేష్, నాగరాజు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-గండీడ్



ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలపై,వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి అన్నారు. మండలంలోని చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం ప్రధానోపాధ్యాయురాలు అరుణా దేవి అధ్యక్షతన నిర్వహించారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలపై, వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులందరూ పాఠ శాలకు హాజర య్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలోఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య.. మల్లేష్,కే. వెంకటయ్య,కే.సికిందర్, తుకారం, పాఠశాలమాజీ చైర్మన్ గడ్డమీది శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టును తాకిన వరద

- 14వేల క్యూసెక్కుల వరద నీరు
- వరి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతుండటంతో 11298 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. ప్రస్తుతం జూరాల జలాశయం నుంచి 14 వేలకు పైగా క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 7,898వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తు న్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు, కాగా ప్రస్తుతం 806.80 అడుగులుగా ఉంది. ఇక నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 505.00 అడుగులుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 32.47 టీఎం సీలుగా నమోదైంది. ఇక నాగర్జునసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 312.05 టీఎంసీలు కాగా ప్రస్తుతం 123.34 టీఎంసీలుగా ఉంది. సాగర్ ప్రాజెక్ట్ నుంచి దిగువనకు 4,997 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరుగు తోంది.జూరాల పూర్తి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుతం 317 మీటర్లుగా ఉంది. జూరాల జలాశయానికి ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో జూరాల దిగువ ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో రెండు రోజులుగా ఏకదాటిగా ముసురుతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. సాదారణ వర్షపాతం కంటే అధికంగా కురిసినా... వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లే పరిస్థితులు కనపడటం లేదు. ముఖ్యంగా ఖరీఫ్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నది. అయితే ఏకదాటిగా కురుస్తున్న వర్షాల వల్ల అధికారులు అప్రమతంగా లేకుంట భారీ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి.

ముఖ్యంగా మట్టి మిద్దెలు కూలీ పోవడమేగాక వృద్దులు పిల్లలు వ్యాదుల బారిన పడుతారని పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో శుక్రవారం సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యింది. అత్యధి కంగా తిమ్మాజీపేట మండల పరిధిలో 20 మిమీ వర్ష పాతం నమోదయ్యింది. అత్యల్పంగా అమ్రబాద్‌లో 5.4 మిమీ వర్షపాత మాత్రమే నమోదు కావడ విశేషం. సాదారణ వర్షపాతం 8 మిమీ వర్షపాతం కాగా ఉమ్మడి జిల్లాలో 10 మిమీ వర్షపాతం నమోదయ్యింది.



శ్రీశైలం రిజర్వాయర్‌లోకి శుక్రవారం 14 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరిందని అధికారులు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో క్రమంగా కృష్ణా నదికి నీటిమట్టం పెరుగు తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద నీరు రావడంతో రైతుల్లో ఆనందం కలిగింది. వరి పంటకు అదును దాటి పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతుల్లో రిజర్వాయర్ లోకి వస్తున్న వరద ఆనందాన్ని కలిగిస్తోంది.ఇప్పటికే గుడిపల్లి ,జొన్నలబొగుడ,ఎల్లూరు రిజర్వాయర్లను నీటితో నింపుతుండగా మరో రెండు రోజుల్లో కాల్వలకు నీటిని వదిలే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

వరి నారుమల్లకు సిద్ధమవుతున్న రైతులు

పత్తి మక్కా రైతులతో పాటు వరి సాగు చేసే రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా వాతావరణం లో మార్పులు వచ్చి వర్షాలు కురుస్తుండడంతో రైతుల మోహంలో ఆనందం చిగురిస్తోంది. తిమ్మాజీపేట,జడ్చర్ల వంటి ప్రాంతాలలో గురువారం రాత్రి 20 మిల్లీమీటర్ల వర్షపాతం పడింది. దీంతో కష్ణానదిలో వరదలు రావడం రిజర్వాయర్లు నిండుతుండడంతో వరి పంట సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. బోరు బావుల కింద ఇప్పటికే కొంతమంది నారు మల్లు వేయగా ఇప్పుడు పూర్తిస్థాయిలో రైతులు పంటను వేయడానికి సిద్ధమవుతున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు గంజి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారంస్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పక నిలబెట్టుకుంటుందని మరొక్కసారి రుజువైందని తెలిపారు. ఎంతో మంది పేద మధ్యతరగతి రైతులకు ఏకకాలం రుణమాఫీ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.కార్యక్రమంలో మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, వెంకటేష్, విజయ్ కుమార్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి'

నవతెలంగాణ జడ్చర్ల

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జడ్చర్ల మున్సిపాలిటీ 11వ వార్డులో కౌన్సిలర్ బి జ్యోతి కృష్ణారెడ్డి వార్డు ఆఫీసర్ భగవాన్‌ని వెంటబెట్టుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పాత ఇండ్లను సందర్శించారు. ఇంటి యజమానులను జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా వీటిని తొలగించాలని లేనియెడల మున్సిపల్ నుంచి నోటీసులు ఇప్పించి ప్రాబ్లం క్లియర్ చేస్తామని చెప్పారు. అదే విధంగా ప్రజలంతా సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం : తహసీల్దార్

నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని సలోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో శ్రీ ధర శివరామ దీక్షితుల ఆనంద సేవా ఆశ్రమం వారు విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు పలకలు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావించి విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని అన్నారు. గురువులు చెప్పిన చదువును శ్రద్ధగా విని భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోవాలని సూచించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పలకలు పంపిణీ చేయడం పేద విద్యార్థులకు ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అచలానంద ఎర్రయ్యారులు కమిటీ అధ్యక్షులు సేవానంద కావలి గోపాల్ ఎంఈఓ రాజు నాయక్ ఎంపీడీవో యశోదమ్మ మాజీ ఎంపీపీ బాలరాజ్ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ కారు ఎవరిది

15 రోజుల నుంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుటే



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గత 15 రోజుల నుండి కారు ఆఫీస్ ఎదుటనే ఉన్నది. ఎంపీటీవో సిబ్బంది పోలీసులకు సమా చారం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎవరు రాక పోవటంతో కారు కార్యాలయ ఆవ ణంలో ఉంది.గతంలో ఒక బైకు మం డల ప్రజాపరిషత్ కార్యాల ఆవరణలో 15 రోజులపాటు ఉండటంతో ఎంపీడీవో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఆ బైకు వ్యక్తి దేవరకద్ర సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిసింది.ఈ కారుకు సంబంధించిన వ్యక్తులు ఇప్పటివరకు ఎవరు రాకపోవడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.

డబల్ బెడ్ రూమ్‌లో కోసం ఎదురుచూపులు

- పూరి గుడిసెలలో వాసం ఉంటున్న నిరుపేదలు

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో కేవలం రెండు గ్రామాలలోని తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు నిర్మించారు. మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టా లను బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామస్తులు నిర్మించిన డబల్ బెడ్‌రూమ్‌లు ఎవరికి సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం నిరుపయోగం గానీ ఉన్నాయి. మిగతా 35 గ్రామాలలో డబల్ బెడ్ రూములు నిర్మించకపోవడంతో పూరి గుడిసెలో నిరుపేదలు జీవనం గడుపుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరినప్పటికీ గృహలక్ష్మి పేరు మీద నిరుపేదలకు 5లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఏ గ్రామంలో కూడా నిరుపేదల అధికారులను ఎంపికలు చేపట్టలేదు.వర్షాకాలంలో నిరుపేద లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కొన్ని గ్రామాలలో పాఠశాలలో తలదాచు కుంటున్నట్లు సమాచారం. ఉడిత్యాల, మోతీగనాపూర్,చిన్నరేవెల్లి, బాలానగర్, చాలామంది నిరుపేదలున్నారు.

రైతు భీమాకి దరఖాస్తులు

నవ తెలంగాణ- రాజాపూర్

రైతు భీమా కోసం తేదీ 28.06.2024 నాటికీ రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుంచి వ్యవసాయ శాఖకి అందింది. కావున మీ వయసు 18-59 (14.08.1965 - 14.08.2006) ఉన్నట్లయితే ఆగష్టు 4 వ తేదీ లోగ మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమాకి దరఖాస్తు చేసుకొవాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. రాజపూర్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో పర్యటించారు.అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధిక వర్షాల వల్ల మునిగి పోయే అవకాశాలు ఉన్నందున పొలాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలని సూచించారు, మొక్కజొన్న లో కత్తెర పురుగు ఆశించి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా అర్హులైన రైతులు అందరూ రైతు భీమా పథకం ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భీమా కోసం తేదీ 28.06.2024 నాటికీ రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందింది. కావున మీ వయసు 18-59 (14.08.1965 - 14.08.2006) ఉన్నట్లయితే ఆగష్టు 4 వ తేదీ లోగ మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమాకి దరఖాస్తు చేసుకోగలరు.1.రైతుభీమా దరఖాస్తు ఫామ్2. పట్టాపాసుబుక్ జిరాక్స్ 3.ఆధార్ కార్డు జిరాక్స్ 4.నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా దారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుభీమాలో తప్పుల సవరణకు ఈ నెల 30 వరకు అవకాశం కలదు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేందర్, విస్తరణ అధికారి మేఘనాథ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ - మహమ్మదాబాద్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. శనివారం మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో బ్యాగరీ చెన్నమ్మ ఇల్లు వర్షానికి కూలిపోవడంతో ఇల్లు ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు,10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వర్షాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదం చోటు చేసుకోకుండా ఉండాలంటే కరెంటు స్తంభాల దగ్గర నిలబడకూడదని, ఇళ్లలో షార్ట్ సర్క్యూట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ గాంధీ నాయక్, ఎస్ఐ శేఖర్ రెడ్డి,నాయకులు కేఏం నారాయణ,ఈసా, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సత్తయ్య, అధికారులు పాల్గొన్నారు.

వాగులు, బ్రిడ్జిల దగ్గర బందోవస్తు

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వాగులు బిర్జుల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి, తెలిపారు. శనివారం పట్టణంలోని వివిధ చెరువులు దగ్గర ఉన్న పరిస్థితులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా పరిధిలోని వివిధ బ్రిడ్జిలు, వాగుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొన్ని గ్రామాలల్లో ప్రజలు బయటకు రాకుండా దప్పు చాటింపు వేస్తున్నామని తెలిపారు. రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎవరు కూడా అనవసరంగా బయటికి రాకూడదని తెలిపారు.వాగులు వంకలు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటే కాబట్టి వాటి దగ్గరికి వెళ్ళవద్దు అని తెలిపారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను కానీ వైర్లను కానీ చేతులతో తాకరాదు. జలాశయాలుల, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు కానీ, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదన్నారు.వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి వాహనాలు ఎవరు కూడా అతివేగంతో నడపరాదన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.పిల్లలు యువకులు నది దగ్గరకు మరియు ఎత్తైన జలాశయాల వద్దకు సెల్ఫీలు తీసుకోవడానికి కానీ ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి.ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే డయల్ 100 కానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చు. జిల్లాలో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి డిజాస్టర్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. కాబట్టి ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, కమీషనర్ మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

జర్నలిస్టుల రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలి

- ఎంపీ డాక్టర్ మల్లు రవికి టీడబ్ల్యూజెఎఫ్ నాయకుల వినతి
- రైల్వేరాయితీల విషయంపార్లమెంట్‌లో జర్నలిస్ట్ తరఫున గళం వినిపించాలి

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లకు ఇచ్చే రాయితీ రైల్వే పాస్ మోడీ సర్కార్ కేంద్రం లో అధికారం చేపట్టిన తరవాత రైల్వే పాస్ రాయితీలను రద్దు చేసిందనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి కొండ కృష్ణ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ లు కాంగ్రెస్ ఎంపి డాక్టర్ మల్లు రవి నీ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం హైద్రాబాద్ లోని అయన నివాసం లో కలసి జర్నలిస్ట్ ల సమస్యల పై పార్లమెంట్‌లో గళం వినిపించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనాది గా వస్తున్న జర్నలిస్ట్ రైల్వే పాస్ రాయితీ నీ కరోనా సమయంలో భాజపా ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు . నాటి నుంచి నేటి వరకు తెలంగాణా వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తరపున జర్నలిస్టుల రైల్వే రాయితీలను పునరుద్ధరించాలని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన కూడ ఎలాంటి స్పందన లేదన్నారు.జర్నలిస్టుల పక్షాన రైల్వే పాసుల రాయితీల పునరుద్ధరణ కోసం పార్ల మెంటులో గళం వినిపించాలని వారు డాక్టర్ మల్లు రవినీ కోరారు.

సర్వేంద్రియానం నయనం ప్రధానం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి
- మెగా ఉచిత కంటి వైద్య శిభిరం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, పెద్దల సూక్తిని నిజం చేస్తున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శరీరంలో ఏ భాగం పని చేయక పోయినా ఈ సమాజంలో బతుకు. కానీ కళ్ళు లేకుంటే ఈ ప్రపంచమే అంధకారం అవుతుందన్నారు. దేనిని చూడలేము దేనిని ఆస్వాదించలేము దేనిని కనిపెట్టలేము దేనిని విశ్వసించలేమన్నారు. ఇన్ని సమస్యలకు ప్రధాన మూలం మన రెండు నేత్రాలు. మారుతున్న సమాజంలో శరీరంలో అవయవాలకు అనేక రుగ్మతలు వస్తు న్నాయి. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు కళ్ల సమస్య తీవ్రంగా ఉంది. 2019 కరోనా తర్వాత కంటిమీద ప్రభావం అధికంగా పడింది. ప్రతి పది మందిలో ఐదు మందికి కంటి సమస్య ఏర్పడింది. అందుకే ప్రముఖ ఎన్నారై ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కంటి శుక్లాలపై దృష్టి సారించారు.శస్త్ర చికిత్సల ద్వారా కండ్లకు పూర్వ దృష్టిని తీసుకురావడానికి కంకణం కట్టుకున్నాడు. అందుకే ఈనెల 19 నుండి 27 వరకు కంటి చూపు పై భగీరథ ప్రయత్నాన్ని మొదలుపెట్టారు.ఈనెల లో 19 నుంచి 27 వరకు వెల్దండ మండలం కేంద్రంలోని ఏ వీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటుకు శ్రీకారం చుట్టి కంటి చూపు మెరుగుదల కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిచే... ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధి ,oచిన వైద్యానికి నైపుణ్యము కలిగిన డాక్టర్లను హైదరా బాదు నుంచి రప్పించి బడుగు బలహీన వర్గాలు పేదలకు ఉచిత చికిత్స అందిస్తున్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బిఐక్యత ఫౌండేషన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరా నికి సంబంధించిన చికిత్సను ప్రారంభించిన తర్వాత సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి మాట్లా డుతూ కల్వ కుర్తి ప్రాంత ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని కంటి చూపున పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 19 నుంచి 27 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహి స్తున్న కంటి వైద్య శిబిరంలో వైద్యం అందిస్తున్నా మన్నారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు, కంటి శు క్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని పేర్కొన్నారు. ఈ కంటి వైద్య శిభిరం వెల్దండ మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్ నందు వెల్దండ, కల్వకుర్తి మెయిన్ రోడ్డు నిర్వహిస్తున్న మన్నారు. నియోజక వర్గ ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అనేకమంది పేదలు కంటి చపు లేక బాధపడుతున్న విషయం నా దృష్టికి రాగానే ఇటువంటి సాహసోపేత నిర్ణయం తీసుకున్నానని ఆయన అన్నారు. కుల మత ప్రాంత రాజకీయాల కతీతంగా ఈ చికిత్సలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా దశలవారీగా అనేక సేవలు నిర్వహిస్తున్న నేను ఇప్పుడు కంటి కోసం చికిత్స చేయడం ఆనందంగా ఉందన్నారు. గతంలో విద్యార్థులకు ఫీజుల చెల్లింపు నిరుద్యో గులకు ఉచిత శిక్షణ జాబ్ మేళా పాఠశాలలకు కనీస వసతుల కల్పన ఆవాసం లేని పేదలకు ఇండ్ల నిర్మాణం రైతులకు ఆర్థిక సహాయం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీల ఏర్పాటు తోపాటు దేవాలయాల పునరుద్ధరణ కు దేవాలయాల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. మొదటి నుంచి ఈ ప్రాంత ప్రజల కోసం నేను ఆసుపత్రులలో అంబులెన్స్ లో ఏర్పాటు చేసి వేలాదిమందికి నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నాను అని ఆయన అన్నారు.నేను చేస్తున్నటువంటి కార్యక్ర మాలు పేద ప్రజలకు ఏ మేరకు ఉపయోగ పడిన నా లక్ష్యం నెరవేరినట్లేనని ఆయన దీమా వ్యక్తం చేశారు.

ప్రజా ప్రభుత్వంలో రైతు సంబరాలు

నవతెలంగాణ- హన్వాడ

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రాహుల్ గాంధీ గారు ఎన్నికల్లో వరంగల్ రైతు డిక్లరేషన్ ద్వారా రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ అయిన సందర్భంగా ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యె న్నం శ్రీనివాస్ రెడ్డికి ధన్య వాదాలు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుమహేందర్ జిల్లా నాయకులు వేముల కృష్ణయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు, డీసీసీ సభ్యులు సుధాకర్ నాయ కులు రాములు, చంద్రయ్య యాదయ్య కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పీఏకు వినతి



నవతెలంగాణ- బాలానగర్

విశ్వబ్రాహ్మణ సమస్యలను పరిష్కరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అందుబాటులో లేనందున విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాపీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలోని పీఏకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బాలానగర్ మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే మాధవాచారి వారి కార్యవర్గం ,రాజపూర్ మండలం అధ్యక్షుడు గణేష్ చారి వారి కార్యవర్గం అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర చారి వారి కార్యవర్గం నవాబ్‌పేట మిడ్జిల్ జడ్చర్ల మండలాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్షాల్లో కరెంట్ షాక్ ప్రమాదం: ఎస్ఐ

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని, జిల్లా ఎస్పీ డి.జానకి సూచనల మేరకు మహమ్మదాబాద్ పోలీస్ శాఖకొన్ని జాగ్రత్తలు సూచించింది.అవేంటో చూద్దాం.తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు.విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు.చెట్లు కూడా షాక్ కొడతాయి.విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి కంప్లైంట్ ఇవ్వాలి.పార్కులలో గానీ, స్టేడియంలో గానీ విద్యుత్ స్తంభలు ముట్టుకోవద్దు.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతోముట్టుకోవద్దు,ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయ కూడదు.గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దు.ఇంట్లోఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, నీటిని ముట్టు కోవద్దు.ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చు. ఉరు ములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్ " కనెక్షన్ తీసివేయాలి.వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే, సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి కరెంటు వస్తువుకూ "ఎర్త్ " తప్పనిసరిగా ఉండాలి. లేదంటే కరెంట్ షాక్ కొట్టగలదు..మట్టి గోడలు పాత ఇళ్లలో నివాసం ఉండరాదని, ప్రయాణాలు చేసేటప్పుడు ఇండికేటర్స్ వాడి నెమ్మదిగా వెళ్లాలని మండల ప్రజలకుఏదైనా సమస్య ఉంటే వెంటనే 100 కు డయల్ చేయాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

ఫ్రిషరీస్ చైర్మన్ కు సన్మానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నియమించిన రాష్ట్ర ఫ్రిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమారుని ఘన ంగా సన్మానించారు.శనివారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో సన్మానించినట్లు జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు.కార్యక్రమంలో మండలాల మత్స్య సహకార సంఘం అధ్య క్షులు రామ చంద్రయ్య,కృష్ణయ్య,రవి, నారా యంణ,మధు,ఆనంద్,యాద య్య, గోపాల్, కురుమూర్తి, రవీందర్, వెంకటేష్,పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | జూలై 21, 2024 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు

వనపర్తి రూరల్ : వర్షాల వల్ల కలిగే సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్యలు వస్తే కంట్రోల్ రూం ఫోన్ నెంబర్లు 08545 -220351, 08545-233 525ను సంప్రదించాలని ఆయన తెలిపారు రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందన్నారు. వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీ పజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడ్డ, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా రైతు రుణ మాఫీపై ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

సైబర్ నేరస్థులతో అప్రమత్తంగా ఉండాలి

- ఆత్మకూర్ ఎస్సై వి.నరేందర్



నవతెలంగాణ- ఆత్మకూర్

రైతులు సైబర్ నేరస్థులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వి.నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలు చేస్తున్న నేపథ్యంలో సైబర్ నేరస్థులు బ్యాంకు లోగోతో వాట్స్ యాప్‌లో ఎపెక్ ఫైల్స్ పంపుతున్నారని పొరపాటున కూడా వాటిని ఓపెన్ చేయొద్దన్నారు. ఎపెక్ ఫైల్స్ ఓపెన్ చేయడం వల్ల మన వాట్స్ యాప్ వాళ్ల కంట్రోల్ లోకి వెళ్లి పోతుందన్నారు. దీంతో సైబర్ నేరస్థులు మన గూగుల్‌పే. ఫోన్‌పే ద్వారా డబ్బులు దోచేస్తారన్నారు. మీ వాట్స్‌యాప్ పనిచేయకుంటే వెంటనే రీఇన్‌స్టాల్ చేసి రిపోర్టు ఆప్షన్ లో రిపోర్ట్ చేయాలని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్ష

- న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజని



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రజని

నవతెలంగాణ - వనపర్తి

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలుంటాయని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, వనపర్తి సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రజని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లను ఆటపట్టించడం, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, క్రమశిక్షణ రహితంగా వ్యవహరించడం, అవమాన పరచడం, వాటిని ప్రేరేపించడం వంటివి ర్యాగింగ్ నేరం కింద వస్తాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా, శారీరకంగా వేధించడం సరి కాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయవ్యవస్థలో అనేక చట్టాలు రూపొందిద్దుకున్నాయన్నారు. ర్యాగింగ్ పాల్పడితే 6 నెలల నుంచి 10 ఏండ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 వేల వరకు జరిమాన విధిస్తారని వివరించారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 18001805522 ను ప్రవేశపెట్టిందని వివరించారు. సఖీ కేంద్రం కార్యనిర్వాకురాలు కవిత మాట్లాడుతూ విద్యార్థులు ఆకతాయి పనులకు పాల్పడకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. సఖీ కేంద్రం ద్వారా మహిళా బాధితులకు అందే సేవల గురించి వివరించారు. సమాజంలో పీడనకు గురైన మహిళలు సఖీ కేంద్రాన్ని సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇందుకోసం 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, డి.కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ జగదీశ్వ ర్, లోక్ అదాలత్, కోర్టు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అమరచింత ఎస్సై సురేష్



సందర్శకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్

నవతెలంగాణ-అమరచింత

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, నదులు ఉప్పొంగే అవకాశాలు ఉన్నావని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి. సురేష్ సూచించారు. శనివారం జూరాల ప్రాజెక్టు సమీపంలో సందర్శకులకు అవగాహన కల్పిస్తూ నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు తెగిపోయే అవకాశాలు ఉన్నావని ప్రమాదాన్ని గుర్తిస్తే తక్షణమే పోలీసు యంత్రాంగానికి, అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఆయన సూచించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలో లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు దిగువకు సందర్శకులు వెళ్లకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వలియొద్దీన్, కానిస్టేబుల్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాల పరిశీలన



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న తాసిల్దార్ వరలక్ష్మీ

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను శనివారం గ్రామ ప్రత్యేకాధికారి, తాసీల్దార్ వరలక్ష్మి సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఉండే పెంటకుప్పలను రెండు రోజుల్లోగా తొలగించాలని యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడం వల్ల గ్రామంలోని వర్షపు నీరు అంతా పాఠశాల ఆవరణలోనే నిల్వ ఉందని సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన పనికి ఎస్టిమేషన్ వేసి నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. ఆమె వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల సవరణ పూర్తి చేయాలి

నవతెలంగాణ -ఆత్మకూరు



ప్రజాపాలన దరఖాస్తులు సవరణ త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి రామసుబ్బారెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సవరణను పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతున సవరించిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ - మదనాపురం

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని తల్లితండ్రులు అన్నారు. మండ లంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో శనివారం ఉపాధ్యాయులు తల్లితండ్రు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటలలో ఉపయోగించే సరుకులు నాణ్యతగా ఉండే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనివర్ధన్, శాంతన్న, నాగన్న, లక్ష్మణ్, కురుమూర్తి, కొండన్న, గౌస్, నాగన్న, అంజయ్య, శివ, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రజలను అప్రమత్తం చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- జూరాల ప్రాజెక్టు పరిశీలన

నవతెలంగాణ - అమరచింత

లోతట్టు ప్రాంతవాసులను అప్రమత్తం చేయాలని వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారు లను ఆదేశించారు. శనివారం ఆయన జూరాల ప్రాజెక్టును సందర్శించి ఎగువ నుంచి వస్తున్న వరదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఎగువ నుంచి భారీగా వరద వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల కృష్ణానదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీవాహక ప్రాంతాలవాసులు అప్రమత్తంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నందిమల్ల క్యాంపు సమీపంలోని బృహత్తర వనంలో కలెక్టర్ మొక్కలను నాటారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో ఉమాదేవి, తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎస్సై బి.సురేష్ తదితరులు ఉన్నారు.

పాఠశాల, ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ

ఆత్మకూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయన జాతర మైదానం సమీపంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులు పాఠ్యా పుస్తకాలను చదివించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని మందుల నిలువ రిజిస్టర్ పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వర్షంతో ఆసుపత్రి పైకప్పు పెచ్చులు ఊడి పడి, అక్కడక్కడ నీరు కారుతుందని, ఆస్పత్రిలో దినసరి కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదని వైద్య సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట తాసీల్దార్ రాజు, ఎంపీడీవో సుజాత, డాక్టర్ ప్రసన్న ఉన్నారు.



విద్యార్థులతో పాఠం చదివిస్తున్న కలెక్టర్ సంచిత్ గంగ్వార్



అధికారులతో కలిసి జూరాల ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

స్మశానవాటిక ధ్వంసంపై ఫిర్యాదు

ఆత్మకూరు పట్టణానికి చెందిన ముస్లింపెద్దలు, యువకులు పట్టణ శివారులోని స్మశాన వాటికలో త్రవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1లో2 ఎకరాల్లో ఉన్న పురాతన సమాధులను కొందరు ధ్వంసం చేశారని కలెక్టర్‌కు వివరించారు. దీంతో ఆయన అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ నాగరాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తాసిల్దార్ రాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ వహీద్, ఇమ్రాన్, సాహిద్, ముజాహిద్, షబ్బీర్, అహ్మద్ ఉస్మాన్, నిరంజన్, ఫేరోజ్, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆగస్టు 4న జరిగే ఐద్వా జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఐద్వా రష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేం ద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి, జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. అన్నింటిలో ముందుండి పోరాడి సమస్యలను పరిష్కరించిందన్నారు. గతంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా గర్భిణీ పరిస్థితి విషమించి మృతి చెందడంతో వారి కుటుం బానికి అండగా ఉండి పోరాడి హాస్పిటల్ యాజమాన్యం నుండి రూ.15 లక్షల పరిహారం అందించామన్నారు. లక్ష్మీనరసింహ కాల నీలో స్థానిక సమస్యలపై కౌన్సిలర్లు, మున్సిపల్ కమి షనర్‌ను కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. అందుకు స్పందిం చినవారు సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించారన్నారు. మా పోరాటాల ద్వారా కొంత వరకు లైంగిక దాడులను అరికట్ట గలిగామన్నారు. గుజరాత్ బిల్కిస్ బానో హత్యాచారం కేసులో నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపాలని అనేక దీక్షలు చేయడం ద్వారా న్యాయం జరిగిందని, నిందితులకు ఇచ్చిన బెయిల్ కూడా కోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. వచ్చే నెల 4న పాతగంజ్‌లోని శ్రీనిక బంకెట్ హాల్లో జరిగే ఈ మహా సభల్లో భవిష్యత్ కార్యక్రమాలపై చర్చిం చనునట్లు వారు తెలిపారు. అదేవిధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలపై చర్చించనున్నట్లు తెలిపారు. కావున ఈ మహా సభలకు జిల్లా ప్రజలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, కవిత, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యూత్ సభ్యులకు సన్మానం



యువకులను సన్మానిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు చెంచువాడలోని ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం చేసిన శ్రీరామ్ యూత్ సభ్యులను శనివారం వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పాఠశాల ఆవరణ శుభ్రం చేయడం అభినందనీయమన్నారు. శ్రీరామ్‌యూత్ సభ్యులు భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిచారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, గ్రామ యువకులు పెడ దోవ పట్టకుండా మంచి మార్గంలో పయనించాలన్నారు. శ్రీరాం యూత్ సభ్యులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాఠశాలలో మిగిలిన పనులను తన సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తానని శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నరాములు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, రంజిత్‌కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, శ్రీరామ్ యూత్ సభ్యులు గోనెల శ్రీకాంత్, మూర్తి, సురేష్, పరమేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని తోమలపల్లి గ్రామంలో శని వారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు రైతులకు సుస్థిర వ్యవసా యం, జీవనోపాధి భద్రత, సమీకృత వ్యవ సా యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జి.భవాని మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం ద్వారా ఏడాది పొడవునా ఆదాయం పొందవచ్చన్నారు. కోళ్లు, మేకల, పెంపకం, ప శువుల పెంపకంతో పాటు వాటి నుంచి వచ్చే వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం వల్ల వచ్చే లాభాల గురించి, రసాయనిక ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంజనేయులు, రైతులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సంత స్థలం పరిరక్షణ కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం

నవతెలంగాణ-పెబ్బేరు



మాట్లాడుతున్న పరిరక్షణ సమితి సభ్యులు

పెబ్బేరు సంత స్థలం పరిరక్షణ కోసం సుప్రీంకోర్టుకు వెళ్తామని వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు. శనివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి సభ్యులు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణానికి ఆదాయ వనరుగా ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ భూమి సంతకు దక్కేంత వరకు పోరాటం చేస్తామని, అందుకు సుప్రీకోర్టు దాకా వెళ్తామన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సంత వల్ల జీవనోపాధి పొందుతున్న కుటుంబాలను, పెబ్బేరు ప్రజలను నట్టేట ముంచాడన్నారు. పట్టాదారులైన ఆలయ పూజారులతో రహస్య ఒప్పందం చేసుకొని సంత స్థలం వారికి వెళ్లేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 12.28 ఎకరాలు సంతకు ఇస్తే అంతే విలువైన స్థలం వారికి ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. వారికి స్థలం చూపించనందుకే పూజారులు హైకోర్టును ఆశ్రయించారని వారన్నారు. హైకోర్టు తీర్పు విషయాన్ని ఎమ్మె ల్యే తుడి మేఘారెడ్డిని కలిసి వివరించామన్నారు. సంత స్థలం దక్కేంత వరకు పోరాటం ఆపమని సుప్రీంకోర్టు వెళ్తామని ఎమ్మెల్యే చెప్పారన్నారు. సమావేశంలో సంత స్థలం పరిరక్షణ సమితి సభ్యులు గోనెల బాలస్వామి, దయాకర్ రెడ్డి, సంతోష్, షకీల్, బుర్రమోని రాములు, బస్వరాజ్ గౌడ్, ఎల్లస్వామి, రాము, కురుమూర్తి పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లొద్దు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని వాగులు, చెరువులు, కుంటలు జలాశయాల్లో నీటి ప్రవాహం అధికంగా ఉ ఉన్నందున మత్స్యకారులు చేపలవేటకు వెళ్లరాదని జిల్లా మత్స్యశాఖ అధికారి బి.లక్ష్మప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఇరిగేషన్ శాఖలో లస్కర్, హెల్పర్‌గా పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులుకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని వీఆర్‌ఏ జేఏసీ మాజీ కన్వీనర్ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 18. ఆగస్టు 23 నుంచి వేతనాలు, ఐదు నెలల 22 రోజుల సప్లమెంటరీ వేతనాలు ఇప్పటివరకు విడుదల చేయలేదని పేర్కొన్నారు.

స్విమ్మింగ్ కోచ్‌గా అమరచింతవాసి

ఆత్మకూర్: అమరచింత పట్టణానికి చెందిన తిరుపతి యాదవ్ మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న తెలంగాణ జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక క్రీడాకారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తిరపతి యాదవ్‌ను అభినందించారు. ఆయన కొంతకాలంగా హైదరాబాదులో ఉంటూ గచ్చిబౌలిలో స్విమ్మింగ్‌పై పట్టు సాధించి, స్విమ్మింగ్ కోచ్‌గా ఎంపికయ్యారన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన వడ్ల కృష్ణయ్య శుక్రవారం మృతి చెందాడు. విషయాన్ని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే రూ. 5వేల ఆర్థిక సాయం చేయగా శనివారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమా మహేశ్వరెడ్డి కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు, నాయకులు కుమ్మరి రాముడు, చాకలి రాముడు, కాశన్న, శ్రీనివాసులు, గాలెన్న, చిన్న వెంకటయ్య, బిచ్చన్న, కాంతరెడ్డి, గొల్ల రాముడు, బాలస్వామి, హనుమంత్, గోపాల్, సాయన్న తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూలై 21, 2024 | www.navatelangana.com

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- సీనియర్ సివిల్ జడ్జి సవిత



నవతెలంగాణ-తాడూర్

విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలకు వారి కష్టాన్ని గుర్తించి వారి ఇష్టానికి అనుగుణంగా ఉన్నతస్థాయి విద్యను అభ్యసించి ఉన్నతశిఖరాలకు ఎదగాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సవిత కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సవిత ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విజయం సాధించాలనే పట్టుదల పెట్టుకుంటే, చదువుపై శ్రద్ధతో నిరంతరం సాధనతో కూడిన చదువు అవసరమన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున వారి ఆశయాలకు అనుగుణంగా చదివి వారి కలలను నిజం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వత్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసులు గుప్తా, మధు, భవాని బాయి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేదల కోసమే మెగా కార్డియాక్ క్యాంపు'



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం ఉంటున్న పేదల కోసమే హైదరాబాద్‌కు చెందిన కేర్ ఆస్పత్రి వారి సహకారంతో మెగా కార్డియాక్ క్యాంపు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని వంద పడకల ఆస్పత్రిలో క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గుండె ఎముకలు న్యూరో సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ క్యాంపును డాక్టర్లచే చూపించుకొని అత్యవసరమైన చికిత్సలు ఉంటే కేర్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డా.ప్రభు, డాక్టర్ మహేష్, కేర్ ఆస్పత్రి డాక్టర్లు సిబ్బంది సాహితీ, పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నవోదయలో ఆరో తరగతి ప్రవేశం కోరే అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్‌నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, ఫోటోతో దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చునని, 2024 సెప్టెంబర్ నెల 16 చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రవేశ పరీక్ష జనవరి 18, 2025న ఉమ్మడి జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు www.Navodaya.gov.in చూడాలన్నారు.

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా యం.ఫిరంగి

నవతెలంగాణ-కందనూలు

సాధారణ బదిలీపై నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం.ఫిరంగి శనివారం కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో డీటీడబ్ల్యూఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న యం.ఫిరంగి సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఏటీడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి డీటీడబ్ల్యూఓగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కమలాకర్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు.

విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

- మండల అధ్యక్షులు వి.ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-తెలకపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే తెలంగాణ శివాజీ, బహుజన విప్లవకారుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ తెలకపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి గౌడ్, తిరుపతయ్య గౌడ్, విజయ్ గౌడు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్ళవద్దని

జిల్లా మత్స్యశాఖ అధికారి హెచ్చరిక

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్ / కందనూలు

విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున వాగులు, చెరువులు, కుంటలు, జలాశయాలు, నదులలో నీటి ప్రవాహం ఉధృతంగా పెరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ఏ.రహమాన్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సమయంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, హెచ్చరికలు వినకుండా వెళ్తే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లాలోని మత్స్యకారులందరూ ఉధృతంగా ప్రవహించే నీటి వనరులలోకి చేపల వేటకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముదిరాజ్‌లచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం ముదిరాజులకు అభ్యాసంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు బయ్యపు వెంకటస్వామి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిందు వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ముదిరాజ్ సంఘం నాయకులు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ పట్టాభి నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామస్వామి, గ్రామ సెక్రెటరీ నీరడీ వెంకటస్వామి, మండల ముదిరాజ్ సంఘం నాయకులు మల్లేష్, సంజీవపూర్ సైదులు, బయపు రాజు, మరికల్ లింగస్వామి, ఆంజనేయులు, సహదేవ్, శివ, శ్రీను, బాలపిరు, బొక్కలయ్య, సత్యం, సలేశ్వరం, కోటమోని రాజు, శోభన్, శ్రీనివాసులు, గేరి రాములుపాల్గొన్నారు.

ఎడతెరిపి వర్షాలతో ప్రజల ఇబ్బందులు

తాడూర్ : ఎడతెరిపి కురుస్తున్న వర్షాలతో రైతులు ప్రజలకు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజుల నుంచి విరామం లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాలు రావడంతో రోళ్లపై నీళ్ల మళ్లీ రాకపోకులకు ఇబ్బందులతో పాటు వర్షాలు ఎక్కువగా కురవడంతో మొలకలు ఎర్రబారి చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.గత రెండు నెలల నుండి వర్షాలు సక్రమంగా పడి ఒక్కసారిగా ఇలా పడడంతో పత్తి మొలకలు మిరప నార్లు మునిగిపోతున్నాయని వాపోయారు. వ్యవసాయ అధికారులు పంట నష్టాలను అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు ఈ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు వస్తున్నాయని బయటకు వెళ్లకుండా ఇళ్లల్లోనే ఉండాలన్నారు. రైతులు, పాడి పశువులను కూడా సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచాలన్నారు. వ్యవసాయ పొలాల్లో ఉండే రైతులు వర్షాలు కురుస్తున్న సమయంలో మోటారు వేయడం గాని, కరెంటు పోల్స్, స్తంభాల వంటి ప్రాంతాలలో ఉండవద్దు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న ప్రజలు వర్షాలు కురుస్తున్న సమయంలో కరెంటుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను, తెగిపోయిన వైర్ల వాటికి దూరంగా ఉండాలని కోరారు. వర్షం వల్ల ప్రమాదం ఎటువైపు నుంచి వస్తుందో తెలియదు కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత వహించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-పెంట్లవెల్లి

చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత వహించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బీ కొల్లాపూర్ అధికారి ఎఈ రవికి సీపీఐ(ఎం) నాయకులు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట దగ్గర జరుగుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులలో నాసిరకమైన ఇసుకతో నిర్మాణ పనులు చేపడుతున్నారని దీనివలన బ్రిడ్జిలు నాణ్యత లేక కొన్ని సంవత్సరాలకే శిథిలావస్థకు చేరుతుందన్నారు. ఈ పనులను అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. అలాగే పనులను ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, రాత్రి వేళలో పనులను నిర్వహించకూడదని వారు ఏఈకి తెలిపారు. ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, హనుమంతులు పాల్గొన్నారు.

వర్షంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించాలి
- చెరువు కట్టలు తెగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెవెన్యూ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి



నవతెలంగాణ-కందనూలు

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు నిర్విరామంగా కురుస్తున్నాయని, రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రెవిన్యూ, అత్యవసర శాఖల అధికారులు అవసరమైన ముందస్తూ జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను శనివారం ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రానున్న మరో రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, నిరంతర వర్షాల కారణంగా జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు తెగిపోకుంట అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టా లన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

ఇన్‌స్పైర్-మానక్ అవార్డ్ గోడ పత్రిక విడుదల..

విద్యార్థులలో వైజ్ఞానిక అంశాలపై ఆసక్తిని పెంచడం విద్యార్థులలో సృజనాత్మకతను ఆలోచనలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డులను అందజేస్తుందని విద్యార్థుల ఆలోచనలకు ఇన్‌స్పైర్-మానక్ ఒక వేదికగా వుంటుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార గోడపత్రులను శనివారం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలో చదివే 6-10వ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లు పంపించి, విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ఆయా సంభందిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం 2024-25కి గాను, ఇన్‌స్పైర్-మానక్ అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, అదేవిధంగా విద్యార్థులు తమ సృజనాత్మకమైన ప్రాజెక్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి గాను ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ కచ్చితంగా ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ఆలోచన ఆధారంగా, వాటిలో ఐదు అత్యున్నతమైన ఆలోచనలు ఎంపిక చేసి సెప్టెంబర్ 15 వరకు



విద్యార్థుల ప్రాజెక్ట్ వివరాలను www.inspireawards-dst-gov.in వెబ్‌సైట్‌లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ పాఠశాల లాగిన్ ద్వారా గడువు తేదీలోపు నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డా.గోవిందరాజు ఆదేశించారు. ఇన్‌స్పైర్-మానక్ అవార్డ్ ఆన్‌లైన్‌లో నమోదు చేసే విషయంలో సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి టి.రాజశేఖర్ రావును 6302538858 చరవాణి ద్వారా సంప్రదించాలని తెలిపారు.

ప్రజలు సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

డిజిటల్ యుగంలో దూసుకుపోతున్న భారతదేశంలో నేడు సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతు న్నాయని, సైబర్ వలలో చిక్కకుండా జిల్లా ప్రజలకు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కొన్ని ముందస్తు జాగ్రత్తలు సూచించారు. కంప్యూటర్, మొబైల్ వినియోగదారులు తమ సిస్టమ్‌లో పొడవైన స్ట్రాంగ్ పాస్వర్డ్‌లను వాడుతూ తరచుగా మార్చుకోవాలి. సోషల్ మీడియా ఖాతాలో డేటా గోప్యతను ప్రైవేటుగా ఉంచుకోవాలి. ఆన్‌లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రామాణికరణ, 2ఎఫ్ఏ ఉపయోగించుకో వాలి. మొబైల్‌లో అప్లికేషన్లు ఇన్‌స్టాల్ చేస్తున్నప్పుడు కాల్స్, కాంటాక్టులు మెసేజ్ మీడియా లొకేషన్‌లు అనుమతించే ముందు ఆలోచించండి. ఉపయోగం లో లేని కంప్యూటర్లు, మొబైల్‌లను బ్లాక్ చేయండి. వెబ్‌సైట్లను బ్రౌజ్ చేయడానికి ముందు url లో https కోసం తనిఖీ చేయండి. జాగ్రత్తల కోసం అపరిచితుడు పంపిన లింకులు యాప్స్‌ను క్లిక్ చేయవద్దు. ఇతరులకు సీవీవీతో సహా వ్యక్తిగత సమాచారం ఓటీపీలను చెప్పవద్దు. తప్పుడు సూచ నలు చేస్తూ మెయిల్స్‌లో పోర్న్ సైట్లు వీక్షించమని వచ్చే సందేహాలు నమ్మొద్దు. మీ స్నేహితులు, బంధు వులుపై అధికారుల వాట్సప్ డీపీలతో డబ్బును అడిగినట్లయితే నమ్మకండి. మీ సిస్టమ్‌లో అసురక్షిత ఆన్ వెరిఫైడ్ ప్రోగ్రామ్ లను ఇన్‌స్టాల్ చేయవద్దు. ఎనీ డెస్క్, టీం యువర్ వంటి రిమోట్ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయొద్దు. ఓపెన్ పబ్లిక్ వైఫై నెట్‌వర్క్‌ను ఉపయోగించొద్దు. పబ్లిక్ ప్రదేశాలలో యూఎస్‌బీ పోర్టులతో ఛార్జింగ్ పెట్టొద్దు. పార్ట్ టైం జాబులు, వర్క్ ఫ్రం హోం అని వచ్చే కాల్స్ సందేశాలను నమ్మకండి.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఎవరు దొరికిన జైలుకే : ఎస్పీ

జిల్లాలో ఎవరైనా మందు తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే పక్కా జైలుకు పంపడం, జరిమానా విధించడం ఖాయమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురు వ్యక్తులకు, కల్వకుర్తి న్యాయమూర్తి జైలు శిక్ష విధించడంతోపాటు వారికి రూ.100 జరిమానా విధించారని ఎస్పీ తెలిపారు. 2024 సంవత్సరంలో ఇప్పటివరకు 15 మందిని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలుకు పంపించడం జరిగిందని చెప్పారు.

15 రోజుల్లో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం

- రాష్ట్ర టీజీఎస్పీడీసీఎల్ సీజీఎం బిక్షపతి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల పరిధిలోని చేగుంట గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను 15 రోజులలో పరిష్కరిస్తామని రాష్ట్ర టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ బిక్షపతి రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గొరిట గ్రామంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ఏఈ, డీఈతో కలిసి చేగుంట గ్రామానికి సంబంధించిన లైన్‌లు అన్ని పర్యవేక్షించి దానికి కావాల్సిన నిధులను ఏర్పాటు చేసి వీలైనంతవరకు 15 రోజుల్లో విద్యుత్ సరఫరా సవ్యంగా అయ్యేందుకు చూస్తామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది జనకో, సింగరేణి నుండి అదనంగా 16వందల మెగా వాట్లు వచ్చిందన్నారు. దీంతో 24గంటలు పవర్ సప్లై అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగదని తెలిపారు. ఎక్కడైనా అంతరాయం వల్ల కరెంటు సప్లై ఆగిపోతే దానికన్నా అదనంగా రెండంతలు పవర్ సప్లై చేయాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఆయన వెంట డీఈ శ్రీధర్ శెట్టి, ఏడి ఆదిశేషయ్య ఏఈ సాయన్న గౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన బాలకిష్టమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నేరళ్లపల్లి మనోహర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక అందించి కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

'రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి'

నవతెలంగాణ-ఊరుకొండ

ధరణి ద్వారా డిజిటలై 2024 జూన్ 28 నాటికి కొత్తగా వచ్చిన పాస్ పుస్తకాలు రైతు సోదరులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శోభారాణి తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 5 వరకు ఉంటుందని తెలిపారు. రైతు బీమాలో ఎలాంటి సవరణలు ఉన్న సరి చేసుకోవడానికి చివరి తేదీ జులై 30 వరకు ఉంటుందని తెలిపారు. కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు, ఇంతకుముందు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా చేసుకోవడానికి అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోడానికి మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

పదోన్నతులు, బదిలీల అనంతర సమస్యలను పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



నవతెలంగాణ-కందనూలు

జూన్ 30 వరకు నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల సందర్భంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ పక్షాన డీఈఓ గోవిందరాజులుకు మెమోరాండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బదిలీల ప్రక్రియలో కొన్ని అసంబద్ధతలు నెలకొని కొందరు ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల్లో కూడా నష్టపోయారని ముఖ్యంగా స్పౌజ్ కేటగిరీలో దరఖాస్తు చేసుకున్న కొందరు ఉపాధ్యాయులు స్పౌజ్ సమీపంలో కాకుండా వారికి అనుకూలంగా ఉన్న ప్లేసులు ఆప్షన్స్ ఇచ్చుకుని బదిలీ పొందడం వలన వారి తరువాతి జనరల్ కేటగిరీ ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ప్లేస్ రాకపోవడంతో నష్టపోయారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. స్పౌజ్ కేటగిరీ వారి అప్లికేషన్ల స్క్రూటినీ పారదర్శకంగా జరగకపోవడం వలన వారు స్పౌజ్ సమీపంలో కాకుండా వారికి నచ్చిన ప్లేస్‌లను ఎంచుకున్నారు. జిల్లాలో సబ్జెక్టు వారీగా, యాజమాన్య వారీగా కేడర్ స్ట్రెంత్ వివరాలు పని చేస్తున్న వారు, ఖాళీల వివరాలు వెబ్‌సైట్‌లో సకాలంలో ప్రదర్శించక పోవడం, అడిక్వసీ విషయంలో గోప్యత ప్రదర్శించారు. పై విషయాలను ఎప్పటికప్పుడు తెలిపినా అధికారులు సకాలంలో స్పందించక పోవడం వలన ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా పై విషయాలపై, ముఖ్యంగా స్పౌజ్ కేటగిరీలో జరిగిన అసంబద్ధతలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ స్కాలర్షిప్స్ చెల్లించాలి : బీఎస్ఎఫ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

బహుజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని శనివారం జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, రవి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

'రైతన్నల రుణం తీర్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి'



నవతెలంగాణ-ఊరుకొండ

రైతన్నల రుణం తీర్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతన్న అని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జకినాలపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల పోషణపై తల్లులకు అవగాహన







నవతెలంగాణ-అచ్చంపేట

పిల్లల పోషణ ఎదుగుదల పైన అసిస్టెంట్ సీడీపీఓ కమల అవగాహన కల్పించారు. శనివారం అచ్చంపేట సెక్టార్ సాయినగర్ 12వ, 16వ అంగన్వాడీ సెంటర్లో అమ్మ మాట-అంగన్వాడీ బాటలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల పైన తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు, కిచెన్ గార్డెన్, ఆరోగ్య లక్ష్మి భోజనం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ, మణెమ్మ, అంగన్వాడీ టీచర్స్ లలిత, సంతోషి, హెల్పర్స్, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

తాడూర్ : నాలుగేళ్ల లోపు పిల్లలు అంగన్వాడీలో చేరాలని ప్రాథమిక విద్యాబుద్ధులు అంగన్వాడీలో నేర్చుకోవాలని అమ్మ మాట-అంగన్వాడీ బాట ఈ నెల 15 నుంచి 20 వరకు అంగన్వాడీ కేంద్రా ల్లో విజయవంతంగా నిర్వహించారని ఆమె అన్నారు. అంగన్వాడీలో తమ పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీలో విద్యార్థులకు పోషకాలు లభించే ఆహారం ఇవ్వబడుతుందని తమ పిల్లల ఆడుతూ పాడుతూ అంగన్వాడీలో అక్షరాలు నేర్చుకుంటారన్నారు. అంగన్వాడీ సెంట్రల్‌లో గర్భిణీలు, బాలింతలకు పాలు, గుడ్డు, భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల పరిధిలోని సదగోడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమం బీపాషా నిర్వహించారు. ఇందులో రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్చుకున్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.అలాగే ఐదు మంది పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, తల్లులు,పిల్లలు ప్రజలు, రిటైర్ అంగన్వాడీ టీచర్ జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పథకాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్దిదారులకు అందించే విధంగా చూడడంతో పాటు గ్రామాలలో పార్టీని పటిష్ఠం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం బిజినపల్లి మండలానికి చెందిన ముక్తార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ముక్తార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వృత్తిలో రాణించేందుకు

వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించాలి : ఎమ్మెల్యే

కందనూలు : ఫోటో, వీడియోగ్రఫీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారు వస్తున్న మార్పులను అధిగమించేందుకు తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ప్రదర్శనకు సంబంధిం చిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు వహించాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వర్షాకాలం కావడంవల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ఏఎన్ఎం నాగలక్ష్మి అన్నారు.శనివారం మండల పరిధిలోని తిరునాంపల్లి గ్రామంలో ఏఎన్ఎం నాగమణి ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి గ్రామంలోని ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహించి నిరోధక టాబ్లెట్లను అందజేసినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఇండ్లలో నీరును నిలుపరాదని, కాగబెట్టిన నీరు తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు. ఎల్లమ్మ, భాగ్యమ్మ, జ్యోతి, ఆశ వర్కర్లు ఉన్నారు.

పొలాల్లో చిరుత సంచారం..

- చిరుత సంచార ప్రదేశాని పరిశీలించిన ఫారెస్టు అధికారులు

నవతెలంగాణ-బిజినేపల్లి

పక్కనే పారెస్టులో కొంతకాలంగా చిరుత పులుల అలకిడితో చుట్టూ పక్కల గిరిజన వాసులకు కంటిపై కునుకు లేదు. చీకటి పడిందంటే పొలాల్లో ఉండేందుకు జంకుతున్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం బిజినేపల్లికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న పోలేపల్లి గ్రామంలోని నాగమ్మకుంట శివారులోని వ్యవసాయ పొలంలో చిరుత సంచారాని రాములు అనే రైతు దూరం నుంచి సెల్‌ఫోన్‌లో వీడియో తీసి గ్రామస్తులకు సమాచారమి చ్చాడు. వ్యవసాయ పొలాల్లో చిరుత సంచరిస్తుందన్న వార్త అనోట ఈనోట పరిసర గ్రామాల ప్రజలకు తెలిసింది. దీంతో అన్నదాతలు ప్రాణభయంతో పొలాలకు వెళ్ళేందుకు జంకుతున్నారు. చిరుతపులిని బంధించి అడవీలో విడిచి పెట్టాలని గ్రామస్తులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. శనివారం తెల్లవారు జామున ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ చంటి పోలేపల్లి గ్రామ శివారులో చిరుత కనిపించిన ప్రదేశానికి వెళ్ళి పాదముద్రలను పరిశీలించారు. అలాగే చిరుతపులి నుంచి ఎలాంటి ప్రమాదం జరకుండా పొలాలకు ఒక్కరుగా కాకుండా ఇద్దరు ముగ్గురు వెళ్ళాలని సూచించారు. అలాగే వన్యప్రాణులకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పొలాల వైపుకు రాకుండా ఉన్నతాధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటానమీ హామీ ఇచ్చారు.

వర్షాకాలం జాగ్రత్తలు తప్పనిసరి

- విద్యుత్ ఏఈ అమర్ సింగ్

ఉప్పునుంతల : విద్యుత్తు వినియోగదారులకు ముఖ్య గమనిక ఈ వర్షాకాలం నలుమూలల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో, పట్టణాలలో,వ్యవసాయ పొలాల మధ్య ఉన్న కరంట్ స్తంభాలు, తడిగా ఉన్న ఇంటి గోడలు, మోటారు స్టార్టర్లు, తెగి పడిన విద్యుత్తు తీగలు, సర్వీస్ వైర్లు ఎవరు కూడా తడిగా ఉన్నప్పుడు తాకరాదు అలాగే ఏదైనా సమస్య ఉన్నప్పుడు సంబంధిత మండల అధికారికి 9440813492 ఫోన్ నెంబర్‌కి సమాచారం ఇవ్వగలరు, లేదా దగ్గరలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్, విద్యుత్తు కార్యాలయంలో ఫిర్యాదు చేయగలని విద్యుత్తు ఏఈ అమర్ సింగ్ వాట్సప్ గ్రూపు ద్వారా తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

బిజినేపల్లి : అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన మాజీ ఎంపీటీసీ అంజనేయులును ఎమ్మె ల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని సల్కేర్పేట మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంజనేయులు మూత్ర పిండాల సమస్యతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి వెంకటస్వామి, పులిదండ నగేష్, కృష్ణారెడ్డి, కత్తి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కార్పోరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్‌ను నియమించి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలం జొన్నలపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బధ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఎస్టీల సమస్యలను తెలిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని కోరినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం బెల్లయ్య నాయక్‌ను శాలువా కప్పి సన్మానించి పూల బుక్క అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఆట పాటలతోనే విద్యను అందిస్తాం



నవతెలంగాణ - గట్టు

పిల్లలకు పౌష్టికాహారం తో పాటు ఆట పాటల ద్వారా విద్యను అందిస్తామని సూపర్‌వైజర్ వాసంతి ఉష అన్నారు. మండలం మిట్టదొడ్డి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్ర మాల్లో భాగంగా చివరిరోజు అక్షరాభ్యాసం తల్లి తండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం,ఆట పాటలతోనే విద్యను అందిస్తామన్నారు.ఆకు కూరల వలన కలిగే ప్రయోజనాలు ఉంటాయన్నారు.అనంతరం మొక్కలు నాటారు.అలాగే బడి బాట పిల్లలను బడిలో చేర్పించారు.

శివరాంకు ఘన సన్మానం



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలం పరిధిలోని అంతపల్లి గ్రామానికి చెందిన శివరామ్ నూతనంగా జూనియర్ లెక్చరర్ నియమితులైన సందర్భంగా శివరామ్‌ను జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు మాజీ గట్టు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంత నాయుడు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్లం దొడ్డి రాజు నాయుడు, బొయాలగూడెం నాగరాజు, పోకకు ఈరన్న,అంతపల్లి దానయ్య, నరసిం హులు,వీరేష్,బీచుపల్లి పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

మిద్దె కుటుంబాలను గట్టెక్కిస్తున్న అధికారులు



నవతెలంగాణ - ఉండవల్లి

గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మట్టి మిద్దె కుటుంబ సభ్యులకు అధికారులు ప్రమాదం నుంచి గడ్డికించే ప్రయత్నాలు చేపట్టారు.శనివారం మానవపాడు మండల కేంద్రంలో మట్టి మిద్దెలు గల కుటుంబాలను సందర్శించి తగు జాగ్రత్తలు సలహాలు అందించారు. పూర్తిగా దెబ్బతిన్న కుటుంబ మట్టి మిద్దె కుటుంబాలను ఆవాస ప్రాంతాలకు వెళ్లాలని వారు సూచిం చారు.రాత్రి వేళలో భారీ వర్షం కురిస్తే ప్రభుత్వ కార్యాలయంలోగాని ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలో సుమారు 10 కుటుంబాల సందర్శించి పలు విషయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి సూపర్డెంట్ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి స్థానికులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పులిమామిడి,హైదరాబాద్ బస్సును పునరుద్ధ రించాలని డీఎంకు వినతి

నవతెలంగాణ-ఊట్కూర్



మండల పరిధిలోని పులిమామిడి, హైదరాబాద్ బస్సును పునరుద్ధరించాలని బిజ్వార్ గ్రామానికి చెందిన ప్రయాణికుడు మహేష్ గౌడ్ శనివారం నారాయణ పేట డిపోవారు నిర్వహించిన డయల్ యువర్ డిఎంకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో నారాయణపేట డిపో నుంచి ఉదయం 7:30 కు ఉట్కూరు, మగ్దంపూర్, బిజ్వార్, పులిమామిడి, జక్లేర్ మీదుగా హైదరాబాద్‌కు నేరుగా బస్సు సౌకర్యం ఉండేదని.ప్రస్తుతం ఆ బస్సు బంద్ అయి దాదాపు సంవత్సరం కావస్తుందని చేరుకున్నారు.బస్సు బంద్ కావడం వల్ల వ్యాపార స్తులు ప్రయాణికులు నేరుగా హైదరాబాద్‌కు వెళ్లలేక అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .దీనికిగాను డిపో మేనేజర్ లక్ష్మీ సుధా సమాధానమి స్తూ డిపోకు కొత్త బస్సులు వచ్చిన తర్వాత తప్పకుండా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

నేడుఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు గురు పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టపాస్) ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సన్మాన మహోత్సవం ఆదివారము ,ఉదయం 10 గంటలకు స్థానిక అంజనాగార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణరెడ్డి,నరసింహ తెలిపారు. కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్రె డ్డి, తపాస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హనుమంతరావు నగర్ సురేష్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పాఠశాలకు రూ.5 లక్షల విరాళం అందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం లో వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘా రెడ్డి బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.ఉపాధ్యాయులను పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు గదుల కొరత ఉందని మరుగుదొడ్ల సమస్య తదితర మౌలిక సదుపాయాలు కొరత ఉన్నాయని తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తన వంతు స్వయంగా 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా తనతో పాటు విద్యను అభ్యసించిన తన సహచర పూర్వ విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలలో చేపట్టే అదనపు గదుల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి వినియోగంలోకి తీసుకురావాలని గుప్తదారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి పాఠశాల ల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి సొంతంగాల్యాబు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయు రాలని ఆయన అభినందించారు

27 నుంచి 6 ,4 సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు

నవతెలంగాణ- నారాయణపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం సైన్స్ చదువుతున్న విద్యార్థులకు 6 ,4 సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు జులై 27 నుండి ఆగస్టు 2 వరకు స్టడీ సెంటర్ ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్ లో నిర్వహించబడునని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

జూరాలలో 12 గేట్లు ఎత్తివేత



- ఇన్ఫ్లో 83000 అవుట్ ఫ్లో 86,679

నవతెలంగాణ - ధరూర్

గత వారం రోజుల నుండి అల్పపీడనం కారణంగా ఎగువ ప్రాంత ంలో వర్షాలు కురుస్తున్న తరుణంలో జూరాల ప్రాజెక్టు జలకళలాడు తుంది ఈ సందర్భంగా ఎగువ ప్రాంతం నుండి ఆల్మట్టి నారాయ ణపూర్ డ్యాముల నుండి భారీ ఎత్తున వరద నీరు రావడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 83 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 1045 అడుగులు ఉండగా వాటర్ లెవెల్ 318.516 నీటి నిల్వ ఉండగా అదే తరుణంలో 9.657 టీఎంసీల వాటర్ ఉండగా ప్రస్తుతానికి జూరాలలో 12 గేట్ల ఎత్తడంతో జూరాల వాటర్ లెవెల్ 7.798 టీఎంసీల వాటర్ నిలవంచుకొని 12 గేట ద్వారా 47 వేల 4204 శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ప్రాజెక్టు నుండి రిజర్వాయర్లకు నెట్టెంపాడుకు 1500 బీమా వన్ 1300 డిమార్ట్ 750 లెఫ్ట్ కెనాలకు ఎనిమిది వందల డెబ్బై రైట్ కెనాలకు 467 పానాల్ కాలువకు 300 క్యూసెక్కుల నీరు నీటిది వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి : సరిత

- బోయలగుడెం పాఠశాలను సందర్శించిన సరిత
- దెబ్బతిన్న తరగతి గదులకు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు ఆదేశించిన
- మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



నవతెలంగాణ - గట్టు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత అన్నారు.గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులకు మరమ్మత్తులు చేయాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య చరవాణిలో ఆదేశించారు.గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బోయగుడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య శనివారం వర్షపు నీటికి దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులను సందర్శించారు.పూర్తిగా తరగతి గదుల పై కప్పులు వర్షపు నీరు కారుతుండటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురౌతూ విద్యాభ్యాసం చేస్తున్నట్లు సరితమ్మ దృష్టికి తీసుకువచ్చారు.అక్కడి విద్యార్థుల గోస విన్న ఆమె మనస్సు చాలించి, అక్కడి నుంచి జిల్లా కలెక్టర్ కు,విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరుగక ముందే,త్వరితగతిన మరమ్మ త్తులు నిర్వహించి,ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకుని విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఆమె అధికారులకు ఆదేశించారు.అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశీలించి,భోజనం విద్యార్థులకు ఒడించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు... అదేవిధంగా జెడ్పీ హైస్కూల్‌గా పాఠశాల అప్‌గ్రేడ్ కావడంతో ఉపాధ్యాయుల కొరతను కుడా తీర్చేందుకు, అధికారులతో మాట్లాడి భౌతికశాస్త్రం, సాంఘిక శాస్త్రం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మ వెంకటేశ్వర రెడ్డి, పెద్దపల్లి అల్వాల రాజశేఖరరెడ్డి, నాగేంద్ర యాదవ్, ప్రకాష్ గౌడ్, ఓంకార్, రవి కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సప్ప,తిమ్మన్ గౌడ్, చిన్నోనిపల్లి వీరేష్, రజాక్,శేఖర్ గౌడ్,ఇందువాసి రమేష్, సుధీర్ గౌడ్, సద్దంఉస్సేన్, ముని నాయుడు, శివ, అశోక్, నర్సింహులు, తిమ్మప్ప ఆనంద్, ప్రతిష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలి

- ప్రధానోపాధ్యాయులు జి నరేష్ కుమార్

నవతెలంగాణ - మల్దకల్

విద్యార్థి జీవితాల్లో బడిని కూడా దైవంగా భావించాలి విద్యార్థి జీవితానికి చదువు ముఖ్యమైన ఆయుధం - చదువే లేకపోతే విద్యార్థి అభివృద్ధిలో శూన్యం.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులు జి నరేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని బిజ్వారం జిల్లా ప్ర పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు జి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లి దండ్రు లు వారి చదువుపై, క్రమశిక్ష ణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రతి భక్తునికి గుడి మసీదు చర్చి ఎంత ప్రాముఖ్యమో - విద్యార్థి జీవితాల్లో బడిని కూడా దైవంగా భావించాలి విద్యార్థి జీవితానికి చదువు ముఖ్యమైన ఆయుధం - చదువే లేకపోతే విద్యార్థి అభివృద్ధిలో శూన్యం .ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటిదగ్గర తమ పిల్లలు చెడు వ్యసనాలకు బానిస కాకుండా, పాఠశాలలో ఉపాధ్యాయులు యిచ్చిన హోంవర్క్ పై సాయంత్రం సమయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ముఖ్యంగా తమ పిల్లలను ప్రతి చేనులో పనిచేయనీయకుండగా,ప్రత్తి పొలాలకు తీసుకెళ్లకు ఒడగా విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. మీలాంటి బాధలు భవిష్యత్తులో మీ పిల్లలు పడకూడదని, అందుకు విద్యాపరంగా తమ పిల్లలపై దృష్టి పెట్టాలని అన్నారు.మధ్యాహ్నం భోజన సమయంలో నాణ్యత గల భోజనం అందించాలని అన్నారు. సమస్యలను విన్న ఉపాధ్యాయులు తప్పకుండగా మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల గ్రామ కమిటీ చైర్మన్ నీలమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కె ఎల్ ఐ పంపులను ప్రారంభించి

ఆయకట్టుకు నీళ్లు వదలాలి : నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కెఎల్ ఐ పంపులను ప్రారంభించి ఆయకట్టుకు నీళ్ల వదలాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈఎంసి ఇరిగేషన్ అనిల్ కుమార్ తో ఫోన్లో మాట్లాడుతూ కేఎల్ఐ పంపులను వెంటనే ప్రారంభించి ఆయకట్టుకు నీళ్లను వదలాల్సిందిగా ఆయన కోరారు. ఒకరోజు ఆలస్యమైన ఒక టీఎంసీ నీటిని మనం నష్టపోతామన్నారు. పైనుంచి వస్తున్నటువంటి కృష్ణానదికి ఎప్పుడు నీళ్లు వస్తున్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాప్రతినిధులను అధికారులను అప్రమత్తం చేసి ఉమ్మడి జిల్లాలోని పంపులు ప్రారంభి ఉప చేసేవారన్నారు. నీటిని వృధా చేయకుండా కేఎల్ఐ పంపులను తక్షణం ప్రారంభించి నీళ్లు వదలాలని ఆయన కోరారు. అదేవిధంగా పాలమూరు పంపుతో పాటు నార్లాపూర్ ను కూడా నింపడం ప్రారంభించాలని ఆయన కోరారు. ఆయన మాటలకు స్పందించిన ఈఎన్ సి వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు

వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మఖ్తల్

వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలని హైకోర్టు జడ్జి జస్టిస్ జువ్వాడి శ్రీదేవికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.మఖ్తల్ కేంద్రంలో నూతనంగా కోర్టును మంజూరు చేసినందుకు శనివారం హైకోర్టు జడ్జి జస్టిస్ జువ్వాడి శ్రీదేవికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో కార్యక్రమంకు హాజరైన హైకోర్టు జడ్జిని ఎమ్మెల్యేతోపాటు స్థానిక నేతలు, న్యాయ వాదులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... మఖ్తల్ పట్టణంలో బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో కోర్టును ప్రారంభించుకునేందంకు ఏర్పాట్లుచేశామని,వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలని కోరారు. రాబోయే పంద్రాగస్టు సందర్భంగా నూతన కోర్టులో జెండా ఎగరాలన్నదే తమ అభిమతమని చెప్పారు.ఈ సందర్భంగా సాధ్యమైనంత త్వరగా కోర్టు ప్రారంభమయ్యేలా చూస్తా మని జడ్జి హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గణేశ్ కుమార్, కావలి తాయప్ప,చెన్నయ్య సాగర్, విఘ్నేశ్వర్ రెడ్డి,కావలి రాజేందర్,చందాపూర్ వెంకట్రా ములు,ఓబ్లేశ్,కల్లూరి గోవర్ధన్,లాయర్లు దత్తాత్రేయ,ఆడెం శ్రీనివాస్,సూర్య ప్రకాష్, హేమ సుందర్, సురేందర్, రామ్మోహన్, రంకుల ఆనంద్, నరేందర్ సాగర్, మహేష్, మోహన్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలి



నవతెలంగాణ - గట్టు

తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత అన్నారు. గట్టు మండలం అంతంపల్లి గ్రామానికి చెందిన బోయ రాములమ్మ పోతురాజు నగేష్ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ తన కుమారుడు శివరామును ఉన్నత చదువు చదివించారు... వారి తల్లిదండ్రుల శ్రమను వృద్ధ చేయకుండా శివరాము జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై సన్మానించి,ఆ యువకుడిని అభినందించారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యకు తమ పిల్లలను దూరం చేయకుండా, ఉన్నత చదువులు చదివించిన రోజు తమ పిల్లలు ఉన్నత స్థాయిలో నిలిచిన రోజు తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. అంతపల్లి అంటే ఉద్యోగులు లేని గ్రామం అని పేరు ఒకప్పుడు ఉండేదని ఇప్పుడు ఆ పేరును రూపుమాపి ఉద్యోగులు ఉన్న గ్రామమనే అందరూ అనుకునేల చేశారన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి,గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, అంతంపల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నర్సింహులు, హన్మంత్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, అశోక్, శివ,నర్సింహులు, ఆంజనేయులు,చిన్నోనిపల్లి వీరేష్,జితేందర్ గౌడ్, భీమన్న,బంగి నవీన్ తదితరులు ఉన్నారు....

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ శివశంకర్



నవతెలంగాణ - నారాయణపేట

అల్పపీడనం కారణంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సిఐ శివ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు నారాయణపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎవరైన ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని అన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజలు వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళరాదని సూచించారు.చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్ లను ముట్టుకోరాదని తెలిపారు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు.స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. వాహన దారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణిం చండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి అని తెలిపారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధించాలి



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధనలు చేయాలని, పిల్లలకు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఎంపీడీవో ధనంజయ గౌడ్.మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ డీవో ధనంజయ గౌడ్. మండల ప్రత్యేక అధికారి జీవరత్నం హాజరయ్యారు విద్యార్థుల క్రమశిక్షణ స్థాయి ప్రగతిపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమ విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కుసుమ మాట్లాడుతూ ఆరవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిం చే సౌకర్యాల గురించి వివరించారు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ంగా క్లాసు నిర్వహించి విద్యాబోధనలో చేసి వారికి చదువులో రాణించే విధంగా విద్యార్థులకు తయారు చేయాలనిసూచించారు.పాఠశాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజు స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు

పాఠశాల కాంపౌండ్లో సీసీబెడ్ నిర్మించాలి :సీపీ(ఐ)ఎం



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాల కాంపౌండ్ నందు విద్యార్థులు తరగతి గదులకు వెళ్లే దారిలో సిసి బెడ్డు నిర్మించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈదన్న మాట్లాడుతూ పాఠశాల కాంపౌండ్ వర్షం నీటితో బురదమయం కావడంతో విద్యార్థులు తరగతిగదులకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవి ంచినా, సమస్య పరిష్కారం కావడం లేదన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కాంపౌండ్ నందు సీసీబెడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కిరణ్ కుమార్, జే.రామకృష్ణ,పి.మౌలాలి,బి.ఆంజనేయులు, శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- వనపర్తిరూరల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది కావున వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా దగ్గు జలుబు, గొంతు నొప్పి, జ్వరం , కడుపునొప్పి వాంతులు విరోచనాలు శ్వాసకోశ సమస్యలు తిన్న ఆహారం జీర్ణం కాక పోవడం, ఇన్ ఫ్లూ ఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరం,హెపటైటిస్, ఏ ఈ వ్యాధులు ప్రధానంగా ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని ఈ వ్యాధుల బారిన పడేటటువంటి అన్ని వయసుల వారు చిన్న పిల్లలు వృద్ధుల్లో ఎక్కువగా హాని ఉంటుందని ఆయన అన్నారు.

ఘనంగా అంగన్వాడీ సెంటర్ లో ఈసీసీఈ డే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఎర్గట్ పల్లి గ్రామంలో ని అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడీ పాట కార్యక్రమంలో భాగంగా శనివారం (ఈసీసీ ఈ డే) ఎర్లీ చైల్డ్ ఫుడ్ అండ్ ఎడ్యుకేషన్ పాలసీ(పూర్వ బాల్య రంభ సంరక్షణ మరియు విద్య) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు మాజీ వార్డ్ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయత్ కార్యదర్శి అంగన్వాడీ టీచర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.